చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : యర్రగొండపాలెంలో 21వ తేదీన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని ఎర్ర గొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరీ ఎరీక్షన్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి నాయకులతో కలిసి, సమావేశాలు ఏర్పాటు చేసి, ఈ నెల 21వ తేదీన చంద్రబాబు నాయుడు పర్యటన జయప్రదం చేయాలని తెలిపారు. అనంతరం దోర్నాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ఐజీని కలిసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సాధారణ బదిలీలలో భాగంగా ఐజి జి.పాలరాజు ఐపీఎస్ గుంటూరు రేంజ్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐజిని వారి కార్యాలయంలో జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఐపీఎస్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మోదీని గద్దె దించడమే లక్ష్యం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మోదీని గద్దె దించడమే కమ్యునిస్ట్ పార్టీ ముఖ్య లక్ష్యం అని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి బానాల రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం సీనియర్ నాయకులు చేనయ్య జండా ఊపి జీపు జాతను ప్రారబించారు. త్రిపురాంతకం మండల కేంద్రంలోని అంబేత్కర్ జయంతి సందర్భంగా విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రచార బెరిని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుదాం అనే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. డి.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని నిలదియ్యక పోతే మనందరి భవిషత్ చీకటిమయం అవుతుందని అన్నారు. ఈ నెలలో యర్రగొండ పాలెంలో జరుగు సమావేశం జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పుల్లల చెరువు కార్యదర్శి గురునాథం, దోర్నాల కార్యదర్శి విశ్వరూ పచారి, పెద్దారవీడు కార్యదర్శి నాగయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు తిరుమలయ్య, తిరుమలయ్య, మల్లికార్జున, నాగేశ్వ రావు, ఆదినారాయణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర - ఒంగోలు : రాజ్యాంగ నిర్మాత, బాబా సాహేబ్ డా.బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలోదళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక నీలం పాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుడ్ న్యూస్ మినిస్ట్రీస్ అంధుల పాఠశాలలో..

ఒంగోలులోని గుడ్ న్యూస్ మినిస్టరీస్ అంధుల పాఠశాలలో అంబేద్కర్ 132 వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడాల్ డాక్టర్ మణిబాబు, ఒంగోలు కార్పోరేటర్లు చల్లా తిరుమలరావు, ఎండేటి రంగారావు, కావాటి రవి ముఖ్య అతిధులుగా విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు.కసుకుర్తి కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంధుల పాఠశాల ఇన్‌చార్జ్ స్వర్ణ మోహనరావు, కమలాకర్, కసుకుర్తి శ్రీను, ప్రసాద్, పాలిటి శ్రీను, హతీబాబు, నీలంపాలెం ఆర్‌పిఎం యూత్ పాల్గొన్నారు.

శాశ్వత రాజకీయ లబ్ధికోసమే మైనార్టీలపై బీజేపీ దాడులు

ఒంగోలులో మాట్లాడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య

- భారత్ బచావో, బీజేపీ హటావో జయప్రదం చేయండి
- ఆర్‌ఎస్‌ఎస్ కలల సాకారానికే రాజ్యాంగ మార్పుకు కుట్ర
- ప్రశ్నించే వారిపై దాడులు..కేసులతో బీజేపీ బెదిరింపులు
- మోదీ పాలనలో పెరిగిన నిరుద్యోగం
- బీజేపీ బాటలోనే వైసీపీ పాలన
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ధ్వజం
- అట్టహాసంగా సీపీఐ, సీపీఎం ప్రచార భేరి

విశాలాంధ్ర - ఒంగోలు :

దేశంలో శాశ్వత రాజకీయ లబ్ధికోసమే బీజేపీ ప్రభుత్వం మైనార్టీలపై చేయిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని సీపీఐ, సీపీఎంల రాజకీయ ప్రచార భేరి కార్యక్రమాన్ని ఈశ్వరయ్య శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు సిపిఐ, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శులు పివిఆర్ చౌదరి, రమేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో దేశంలోని సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నా రన్నారు. 2013 సార్వత్రిక ఎన్నికల సమయానికి అదాని ఆస్తులు రు. 36 వేల కోట్లు ఉంటే, హీడన్ బర్గ్ అదా నీ అక్రమాలపై నివేదిక ఇచ్చే సమయానికి ఆయన ఆస్తులు రూ.28 లక్షల కోట్లు సమకూరాయన్నారు. దేశంలో ఎవరి దగ్గర లేనంతగా ఆస్తులు అధాని వద్ద పోగు పడ్డాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి విలువ ఇవ్వని, దానిని కూకటివేళ్ళతో సహా పీకుదేయాలనే ఆలోచనలో ఉన్న పాలకులు నేడు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలలో భాగంగా రాజ్యాంగంలోని సామ్యవాదం అనే పదాన్ని తొలగించేందుకు బిజెపి కుట్ర పన్నుతున్నదన్నారు. దేశంలో లౌకికత్వాన్ని కాపాడుకోవడంలో కమ్యూనిస్టులది కీలక పాత్ర అన్నారు. కమ్యూనిస్టులు మా దేహాలు ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలను కానివ్వం అనే నినాదంతో ముందుకు సాగుతున్న పార్టీలు అన్నారు. బూర్జువా పార్టీలు సైతం దేశములో కమ్యూనిస్టులు లేకపోతే పేదలకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొనటం, కమ్యూనిస్టు పార్టీలు ఎవరికోసం పనిచేస్తున్నాయో తెలియజేస్తుందన్నారు. ప్రశ్నించే వారిపై మోడీ ప్రభుత్వం దాడులు చేయటం, అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికే బీజేపీ మీడియాలోకి చొరబడి తన మీడియా ద్వారా తాను చెప్పదలుస్తుంది చెప్తూ దేశాన్ని మరింత సంక్షోభంలోకి నడిపిస్తుందన్నారు. అందులో భాగంగానే జి నెట్వర్క్ ద్వారా సినిమాలు, సీరియల్స్ లతో మతోన్మాదాన్ని మరింత రెచ్చగొట్టేలా ప్రయత్నాలు చేస్తుందన్నారు. సర్జికల్ స్ట్రైక్ సినిమా అందులో భాగమేనన్నారు. కమ్యూనిస్టు భావజాలాన్ని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందన్నారు. దేశంలోని ప్రతి ప్రాంతం నుండి బిజెపి పాలనను ఎండ కొడుతూ ఆందోళనలు, ఉద్యమాలు, కార్మికఉద్యమాలు రావాలన్నారు. విదేశాల నుండి బ్లాక్ మనీని తీసుకువస్తానన్నా మోడీ హామీలు ఏమయ్యా అని ప్రశ్నించారు. బిజెపి హటావో చేసుకో బచావో పేరుతో సాగుతున్న ప్రచార జాతను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పోనాటి ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతికి సిపిఐ సిపిఎంల ప్రచార భేరి కార్యక్రమానికి సారుప్యత ఉందన్నారు. రాజ్యాంగం అమలులో వచ్చిన నాటి నుండి బిజెపి అధికారంలో రాకముందు వరకు దేశంలోని ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే అందుకు కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం కూకటి వేళ్ళతో సహా గడ్డపారతో పికిలించేందుకు ప్రయత్నిస్తుం దన్నారు. రాజ్యాంగ పీఠికలో భిన్నత్వంలో ఏకత్వం అనే సూక్తితో దేశం శోభిల్లుతుంటే, బిజెపి మాత్రం ఏకత్వంలో భిన్నత్వం పేరుతో దేశంలోని ప్రజలను కులతత్వంతో మతతత్వంతో మరింత సంక్షోభములోకి నెట్టి వేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో ప్రజలు భాగస్వామ్యం కాకపోతే రాజ్యాంగం నిలబడదన్నారు. ప్రజలను చైతన్యపరిచేందుకే ఈ ప్రచార బేరి కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా సిపిఐ, సిపిఎం లో నిర్వహిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఐ సిపిఎంల ఉద్యమాలకు మద్దతుగా నిలిచి జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ సిపిఐ, సిపిఎం ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న ఒంగోలు లోని అద్దంకిబస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ మాట్లాడుతూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి పాలక చరమగీతం పాడాలన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఐ. సిపిఎం ప్రచార భేరి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు, ఎస్ డి సర్దార్, సిపిఎం నాయకులు జీవి కొండారెడ్డి, దామా శ్రీనివాసరావు, ఇరు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : మోదీ ప్రభుత్వం గద్దె దిగే వరకు సిపిఐ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, కనిగిరి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ యాసిన్ స్పష్టం చేశారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కనిగిరి ఒంగోలు బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి సిపిఐ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. రవీంద్రబాబు, యాసిన్ మాట్లాడుతూ మోదిని గద్ద దించండి దేశాన్ని కాపాడండి నినాదంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వ్యతిరేక నిరంకుశ విధానాలపై ఇంటింటికి సిపిఐ ప్రచార భేరి కార్యక్రమం జరిగింది. కనిగిరిలో ప్రచార భేరి కనిగిరి పురవీధుల గుండా భారీ ర్యాలీతో ఒంగోలు బస్టాండ్ నుంచి ఎమ్మెస్సార్ రోడ్ స్టేట్ బ్యాంక్ మీదుగా వైఎస్సార్ రోడ్ చేరుకొని ఆ తర్వాత పామూరు బస్టాండ్‌లో ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, మండల కార్యదర్శి జిపి రామారావు, పోతుల ప్రభాకర్, ఎస్ కే వై పెద్ద మస్తాన్, నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ వజ్రాల సుబ్బారావు, సిపిఐ సీనియర్ నాయకులు బ్యంగి సుబ్రహ్మణ్యం, ఏఐటీయుసి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, ఐ వెంకటరెడ్డి, మోహన్‌రావు, ఆర్ సూరిబాబు, సునీత, సయ్యద్ మౌలాలి, షరీఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పుట్ట సుబ్బారావు, ఏ కోటయ్య, అశోక్, నాసర్, మస్తాన్, ఎస్టియు నాయకులు మల్లికార్జున, దొడ్డ తిరుపతిరెడ్డి ఇతర ప్రజా సంఘాలు అనుబంధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



ఒంగోలులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఈశ్వరయ్య, ఆంజనేయులు, ఎంఎల్ నారాయణ, హనీఫ్

కనిగిరి

మార్కాపురం

శింగరాయకొండ

విశాలాంధ్ర-మార్కాపురం : కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభం లోకి నెట్టిన బీజేపీ ప్రధాని నరేంద్రమోడిని పదవినుంచి దించడం ద్వారానే దేశాన్ని రక్షించవచ్చని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య, అన్నారు. మోడీని దించండి దేశాన్ని కాపాడండి అనే కార్యక్రమంలో భాగంగా సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో పెద్ద ఎత్తున ప్రదర్శన కార్యక్రమం జరిగింది. నాసరయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దాసోహంగా పనిచేస్తుందని అందులో భాగంగా లక్షల కోట్ల రూపాయల లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి, రైల్వేలు, గంగవరం, రామాయపట్నం పోర్టులు, విమానాశ్రయాలు, హిందుస్థాన్ పెట్రోల్, కెమికల్స్ తదితర కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలను కారుచౌకగా ఆదాని, అంబానీలకు అప్పచెబుతూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. మోడి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని నాసరయ్య కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్‌కె కాశిం, సీపీఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, ఆ పార్టీ నాయకులు రఫి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - శింగరాయకొండ : లౌకిక వాదాన్ని మంటగలుపుతూ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ జనతాపార్టీని సాగనంపేందుకు భారతదేశంలోని ప్రతి ఒక్కరూ వామపక్షాలకు మద్దతు తెలపాలని కొండెపి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కె.వీరారెడ్డి పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నాయకులు ప్రచార భేరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజ్యాంగం ద్వారా పేద ప్రజలు, రైతులు,సామాన్యులు సాధించుకున్న హక్కులను ఈ ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14నుండి 30వతేదీ వరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ప్రచారభేరి కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ మద్దతు పలకాలని, బిజెపిని సాగనంపి, దేశాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కొండెపి సహాయ కార్యదర్శి బాలకోటయ్య, సిపిఎం మండల కార్యదర్శి రాము, సిపిఐ మండల కార్యదర్శి బాలాజీరెడ్డి, నాయకులు బలరాం, జాకీర్ హుసేన్, రామ్మూర్తి, ప్రసాద్, జైభీమ్ జెఎసి జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రమాదిగ పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం..నేటి యువతకు స్ఫూర్తి

- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి
- అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నేతలు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని జిల్లా వ్యాపితంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పట్టణాలలో, గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నేతలు, ప్రజాసంఘాల నేతలు అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. ఆయన అడుగుజాడలలో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో..

నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఒంగోలు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సూచనల మేరకు ఈరోజు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్.సి సెల్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఏదురుగా గల అంబేద్కర్ భవన్ వద్ద గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఆధునీకరణ చేసిన అంబేద్కర్ భవన్‌ను వైసీపీ నాయకులకు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన తదుపరి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులచే బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుండి శ్యాము, ఎద్దు శశికాంత్ భూషణ్, పసుమర్తి హఘయ్యరాజు, కొఠారి నాగేశ్వరావు,కామేపల్లి శ్రీనివాసరావు, నాలం నరసమ్మ, రావుల పద్మజ, కే కుసుమకుమారి,ల్.టి భవాని,మేరి రత్న కుమారి, పెద్దిశెట్టి వరలక్ష్మి,టి. అనంతమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

ఆత్మగౌరవమే శ్వాసగా, అక్షరాన్ని ఆయుధంగా మలిచి, జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేసిన ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" అని రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కో చైర్మన్ వుద్దండి మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో డా" బిఆర్ అంబేద్కర్ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, రసూల్, కొప్పోలు సుబ్బారావు, జిల్లా ప్రధానకార్యదర్శి సుదర్శి రవి, జాకోబు, రమణయ్య, జనార్దన్, అల్లాబక్షు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాయంలో...

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మల్లికగర్గ్, పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దార్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐక్యవేదిక నాయకులు కలెక్టరేట్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పైనం మధుబాబు మాట్లాడుతూ దళిత బహుజనలందరూ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు చైతన్య ప్రసాద్, పాలేటి కృష్ణబాబు, గోగుల చెన్న య్య, రాజారావు, ప్రభుదాసు, యోహాను, శ్రీను పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

అంబేద్కర్‌కు నివాళులర్పించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సామాజిక వివక్షపై జీవితాంతం పోరాడిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తిలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక హెచ్. పి.ఎం. కాలేజీ సెంటర్, ప్రకాశం భవనం సమీపంలో ఉన్న ఆయన విగ్రహాలకు ఆర్.పి. చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ. స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు: మేయర్ శ్రీమతి గంగాత సుజాత. ఏ.ఎస్.పి. నాగేశ్వరరావులతో కలసి కలెక్టర్ పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాల్యంలో పాఠశాలలో వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్ దీనిని అధిగమించడానికి విద్య పోరాటమే మార్గమని గుర్తించి ఉన్నత విద్యావిందునిగా, గొప్ప మేధావిగా, రాజ్యాంగ రూపశిల్పిగా ఎదిగారవి కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కరు ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చూపిన బాటలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి కూడా ఎస్.సి.. ఎస్.టి., బి.సి. మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఒంగోలులో అంబేద్కర్ ఆడిటోరియం కోసం ఇప్పటికే స్థలం కేటాయించినందున నిర్మాణ పనులు కూడా త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి నిధులు తీసుకువస్తామని చెప్పాడు. మేయర్ గంగాధ సుజాత మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ఇంత బలంగా ఉండటానికి దూరదృష్టితో ఆలోచించి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమని కొనియాడారు.

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట మంచి పుస్తకం షాప్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరు రంగారావు మాట్లాడుతూ నిన్న వర్గాల హక్కుల కోసం కుల అసమానతలకు వ్యతిరేకంగా జీవితాంతం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ వెలువాడల్లో మగ్గుతున్న కోట్లాదిమంది బ్రతుకుల తలరాతలను మార్చి, దేశంలోనే ప్రతి ఒక్కరికి అణగారిన వర్గాలకు రాజ్యాంగం ద్వారా హక్కులను ప్రసాదించిన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విప్లవ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ భీమవరపు సుబ్బారావు, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ఎం జార్జి, దళిత హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు కరువది సుబ్బారావు, ప్రజా రచయిత రెబ్బవరపు ఉదయ్, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ అధ్యక్షులు దాసరి సుందరం కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు కే నరసింహ, అంకయ్య, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శివ, పి శ్రీను, బ్రహ్మానందం పాల్గొన్నారు.

అంబేద్కర్ వాదుల ఆధ్వర్యంలో...

ఒంగోలు అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా హెచ్ సిఎం కళాశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా అంబేద్కర్ వాదుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్ నాయక్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె అర్జున్ నాయక్, ఒంగోలు ఆర్డిఓ విశ్వేశ్వర రావు, ఏపీఆర్ఓ డి దుర్గాప్రసాద్ తదితర అధికారులు పాల్గొని ప్రారంభించారు.

ప్రపంచ మేధావి అంబేద్కర్

ఘనంగా 132వ జయంతి

విశాలాంధ్ర-దొనకొండ: రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డా.బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు మండల ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ సాంబ శివరావు, యుటీఎఫ్ నాయకులు, ఓబ్బాపురం యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ ఉషామురళీ మాట్లాడుతూ దేశంలో వర్ణ వ్యవస్థను మంట కలిపి, తరతరాల బానిసత్వ సంకెళ్లు విజ్ఞాన వికాసంతో పటాపంచలు చేసి ముందు తరాలకు డా.అంబేద్కర్ స్ఫూర్తిగా నిలిచారన్నారు. సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి మాట్లాడుతూ ఆయన చూపిన బాటలో ముందుకు సాగి అభివృద్ధి వైపు పయనిద్దామని తెలిపారు. ఓబ్బాపురం అంబేద్కర్ యూత్ భారీ అన్నదానం చేశారు. ఎంపీటీసీలు గుంటు అజయ్, యం.ఆంటోబాబు, ఉప సర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, పాతకోట కోటిరెడ్డి, గార్లపాటి యల్లయ్య, మల్లెల రామిరెడ్డి, షేక్.సలీమ్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రమాదేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ గొప్పతనం గురించి తహసిల్దార్ రమాదేవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవం, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక తెలిపారు. మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో జయంతి వేడుకలు, గ్రామ సభ నిర్వహించారు. చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ గంటా రమణారెడ్డి, సర్పంచ్ చిత్తూరు హారిక మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి, అభివృద్ధికి తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగాన్ని రచించి, పేద వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మోహన్‌రావు, గ్రంథ పాలకుడు వెంకటేశ్వర్‌రెడ్డి, రామచంద్ర కోట ప్రధానోపాధ్యాయులు మహంతి నాయక్, ఎస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెద్దదోర్నాల : నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవం, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని దోర్నాల టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక నటరాజ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకుడు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి, అభివృద్ధికి తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టు సుధాకర్ రెడ్డి నాగేంద్రబాబు దొడ్డ శేషాద్రి ఈదర మల్లయ్య, చంటి,శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు

రిజర్వేషన్ ఫలాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా పొందుకున్న రిజర్వేషన్ ఫలాలను అందిపుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని మండల తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలోని వైయస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శుక్రవారం జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకల సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పిల్లిబాల నరసయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు వైద్యాధికారి ఎస్పీ బాలయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రిజర్వేషన్ వలన పొందిన మేలులను మరిచే వారిగా ఉండకుండా అందరు విద్యావంతులై ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఎస్సై కే దీపిక మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకొని అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. వచ్చే ఏడాది అంబేద్కర్ జయంతి నాటికి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంచి కల చిన్న కోటేశ్వరరావు సర్పంచి భూదాల జోసెఫ్ కమలాకర్ రావు మాజీ సర్పంచ్ పందిటి ఏసేబు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కడెం ఆంజనేయులు సూచించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం సాధిస్తాం అంటూ పెద్ద ఎత్తుననినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు భూదాల థామస్ ఉడుముల పెదకాశిరెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రకాష్ దళిత నాయకులు పిల్లి చిన్న టీవీకొండయ్య పిచ్చయ్య వీఆర్వోలు పలు గ్రామాల దళిత నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-పామూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. డోలా శేషాద్రి ఆధ్వర్యంలో మదర్స్, అనాధ ఆశ్రమంలో విద్యార్థులకు, ముఠా కార్మికులకు అన్నదానం నిర్వహించారు. శేషాద్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేద వర్గాలకు అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మోరబోయిన గంగరాజు యాదవ్, మండల నాయకులు మన్నం రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్), గుంటుపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు ఆదర్శం అంబేద్కర్

విశాలాంధ్ర-పామూరు : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శమని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, స్వచ్ఛఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ అడ్వైజర్ డాక్టర్ జయప్రకాష్ సాయిలు అన్నారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దారపనేని చంద్రశేఖర్, డాక్టర్ జయప్రకాశ్ సాయిలు అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని, ఔన్నత్యాన్ని, విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంబేద్కర్ ఆలోచన విధానాలను కొనసాగిస్తామని సర్పంచి తాతపూడి సురేష్ బాబు సచివాలయ మండల కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల సచివాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, తాతపూడి నాని సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేయాలని తెలుగుదేశం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్ర భూపాల్‌రెడ్డి, శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు శ్రేష్ట ఫౌండేషన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 132 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వెలిగండ్ల సెంటర్ నుండి భారీ ర్యాలీతో విగ్రహం వద్ద దండలు వేశారు. అనంతరం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి యద్దనపూడి సాల్మన్ రాజ్, కొండు భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి, తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, చందా బాలకాశిరెడ్డి, వెన్న రమణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గోన వెంకటయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి, కీసర రమణారెడ్డి, దారెడ్డి సుబ్బారెడ్డి, గోన బర్న, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలకోటయ్య, చెన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా టంగుటూరు మండలంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు.

అదేవిధంగా వైయస్సార్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ పార్టీ కొండేపి నియోజకవర్గ ఇంచార్జ్ వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సతీష్ ఆధ్వర్యంలో, బిజెపి నాయకులు బాలకోటయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు స్థానిక ఎమ్మెల్యే స్వామి, మండల పార్టీ అధ్యక్షులు కామిని విజయకుమార్, మండల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసిన నివాళులు అర్పించారు.

అన్ని వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి

విశాలాంధ్ర-పామూరు : ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి అని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ మండల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

అంబేద్కర్‌కు నివాళులర్పించిన న్యాయవాదులు

విశాలాంధ్ర-కనిగిరి : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 136 జయంతి సందర్భంగా బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శుక్రవారం విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి యరజాల బాలనారాయణ, సహాయక కార్యదర్శి అచ్యుత సుబ్బారావు, ట్రెజరర్ బుర్రి శ్రీనివాసరావు, ఈసీ సభ్యులు సయ్యద్ షాహిద్ మహ్మద్ అబ్దుల్ ఫయాజ్‌తో పాటు న్యాయవాదులు సిహెచ్ సాల్మన్, బి మోహన్, మద్దెబోయిన విద్యయాదవ్, కంచర్ల శ్రీను, నంబుల నాగరాజు, విజయచంద్, సిహెచ్ కిషోర్, న్యాయవాదుల గుమాస్తాలు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం స్ఫూర్తి దాయకం

విశాలాంధ్ర-టంగుటూరు : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు బొడ్డు సతీష్ అన్నారు. శుక్రవారం బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సెల్ స్టేట్ కన్వీనర్ కుంచాల తిరుపతి, పొన్నలూరు మండల అధ్యక్షులు పిల్లి భాస్కర్‌రెడ్డి, పొన్నలూరు సీనియర్ నాయకులు తానికొండ శ్రీనివాసులు, టంగుటూరు యువ నాయకులు నేలకూరి ప్రదీప్, పొన్నలూరు యువ నాయకులు గొట్టిపాటి అనిల్ పాల్గొని నివాళులు అర్పించారు.

అంబేద్కర్ ఆశయ సాధనే అందరి లక్ష్యం కావాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే అందరి లక్ష్యం కావాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస్ రావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి తదితరులు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ జి సుబ్బయ్య, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, మల్కాపురం సర్పంచ్ కాలేషా వలి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఈఓఆర్ డి ప్రసన్నకుమార్‌పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో : మండల కేంద్రమైన తాళ్లూరులోని ఎస్సీ కాలనీలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకట్‌రెడ్డి కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రారంభించారు. వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి ,గ్రామ సర్పంచ్ సర్జన్, ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

బొద్ధి కూరపాడులో : మండలంలోని బొద్ధికూరపాడులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్‌ఎం ఏం పాపారావు అధ్యక్షతన బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిసి చైర్మన్, విశ్రాంత ఉద్యోగులు యోగి రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్ అంజిరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలోని సచివాలయంలో గ్రామ సర్పంచ్ మందాసాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాలకోటయ్య, గ్రామ కార్యదర్శి ఎస్.కె షహనాజ్ బేగం, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : భారతదేశంలో దళిత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం 132వ జయంతిని

ఘనంగా జరుపుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ దళితుల సంక్షేమం కోసం అధ్యయనంచేసి భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ ఒక మతానికో, కులానికో చెందిన వ్యక్తి కాదని, ఆయన భారతదేశం గర్వించదగ్గ ఒక మహోన్నత వ్యక్తి అని అన్నారు. దాసరి ఏసుబాబు మాట్లాడుతూ మహిళలకు, పేదలకు, బడుగు వర్గాలకు, దళితులకు అనేక హక్కులు రాజ్యాంగంలో కల్పించిన మహానుభావుడు అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కేతావత్ పూర్ణచంద్రనాయక్ మాట్లాడుతూ 10 నెలల కాలంలో 16 వేల పుస్తకాలు చదివిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉలగల్లు సర్పంచి జనమాల నాగేంద్ర పిచ్చయ్య, సింగనపాలెం సర్పంచి కందిమల్ల గీతాంజలి. పసుపుగల్లు ఎంపీటీసీ దాసరి పెద్ద అంజయ్య. వేంపాడు సర్పంచి వద్దిపోగు గురవయ్య. గోపన బోయిన వెంకటరావు, బెంజిమెన్, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-పామూరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను జయంతి సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్ కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు సహాయ కార్యదర్శి సూరిబాబు సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, సత్తార్ రఘునాథరెడ్డి, ప్రసాదు, కొండలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ త్యాగాలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-కనిగిరి : అంబేద్కర్ త్యాగాలు వెలకట్టలేనివని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. శుక్రవారం కనిగిరి ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని, ప్రపంచవ్యాప్తంగా ఆయన భారతదేశాన్ని చేసిన సేవలు హర్షించదగినవి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు యర్రగొండపాలెంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. యర్రగొండపాలెం నియోజక వర్గ టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన, పీడిత జాతుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, కామేపల్లి వెంకటేశ్వర్లు, చెవుల అంజయ్య, ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని భోగనంపాడు గ్రామం నందు శుక్రవారం నాడు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భోగనంపాడు సర్పంచి బడుగు సత్యా సెక్రెటరీ ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం సర్పంచి వెంకటేశ్వర్లు అగ్రహారం సర్పంచి షేక్ చిన్ను మస్తాన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనే అందరి లక్ష్యం కావాలి

విశాలాంధ్ర-మార్కాపురం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఇన్‌చార్జి తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఏవన్‌గ్లోబల్ కళాశాలలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్‌అలీబేగ్, జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ రాజబాబు, విహెచ్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, మునిసిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, మునిసిపల్ కమిషనర్ డీఎస్ గురుకుమార్‌లు వారివారి కార్యాలయాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పెద్ద దేశమైన భారతదేశంలో విభిన్న మతాలు, విభిన్న కులాలకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపమైన మన దేశంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఏపీ ఎస్‌టియూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కె ఎర్రయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు వెలకట్టలేనివని ఆయన రచనలు దేశానికే కాకుండా అంతర్జాతీయ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓ బీ రాందాస్‌నాయక్, ఎస్‌టియూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండ్లా రామాంజనేయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు అన్నారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం గిద్దలూరు పట్టణంలోని నంద్యాల హైవే రోడ్డులో గల డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అన్నా, పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,జడ్పీటీసీ సభ్యులు,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు,వైసీపీ నాయకులు,సర్పంచ్ లు,నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,కో -ఆప్షన్ సభ్యులు వైసీపీ అనుబంధ విభాగాల కార్పొరేషన్ డైరెక్టర్ సభ్యులు, కార్యకర్తలు,సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారధులు, పలు శాఖల అధికారులు,ప్రజలు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గొప్ప దార్శినికుడు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతకాలని చెప్పి, సమాజ అసమానతలు తొలిగించిన దార్శినికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఉపాధ్యాయులు గద్దె శేషయ్య అన్నారు. అంబేద్కర్ జయంతి సంధర్భంగా మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ నగర్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్దె శేషయ్య (ఉపాధ్యాయులు), శిఖా సోమయ్య(మాస్టర్) కుమారుడు సీనియర్ సబ్ ఎడిటర్ శిఖా సంధ్య సుందర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి కొలకలూరి సురేష్ సభాధ్యక్షులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కత్తి రామ్ అత్తంటి కోటేశ్వరరావు, జోగి, కొలకలూరి నాగార్జున, కత్తి పవన్ కుమార్, కొల కలూరి సురేష్, కొలకలూరి రవిచంద్ర, బత్తిన వంశీ కృష్ణ, వెల్పూరి అజయ్, కత్తి అశోక్, కత్తి రాజేష్, కొలకలూరి మాణిక్యరావు, మున్నంగి రవితేజ, కొలకలూరి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే అందరి లక్ష్యం కావాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు.శుక్రవారం హనుమంతుడు మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కూడలి దశరథ, బలసాని కోటయ్య, ప్రభుదాసు, మాసేపోగు ఎర్రయ్య, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, హరినాథ్‌రెడ్డి, కాసింవలి మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా మదర్ సేవా సమితి, మానవతా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వైయస్సార్ రోడ్డులోని యోగ మందిరంలో వైద్యులు చొప్పరపు గురుబ్రహ్మం ఆర్థిక సహకారంతో పేద మహిళలకు చీరల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, డాక్టర్ మర్రి ధనుంజయుడు, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, కనిగిరి మున్సిపాలిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ వివి మనోహర్, పసుపులేటి అరుణోధర్, మానవతా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు సోమిశెట్టి శ్రీనివాసులు పిచ్చిరెడ్డి, రమణారెడ్డి, మదర్ సేవా సమితి అధ్యక్షుడు ఎస్ఎన్ రసూల్, షేక్ నాయబ్ రసూల్ ఉన్నారు.

పెద్దిరెడ్డి పద్ధతి మార్చుకో...

వైసీపీ నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర-మార్కాపురం : నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆయన సోదరుడు కుందూరు క్రిష్ణమోహన్‌రెడ్డిలపై ఆ పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి చేసిన ఆరోపణలను వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మురారి వెంకటేశ్వర్లు, ఆ పార్టీ నాయకులు కూరాటి చెన్నకేశవులు, సీహెచ్ శ్రీనివాసులు, ఎం ఉత్తమ్‌కుమార్, డి.బాబి, మునిసిపల్ కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ ఇటీవల మార్కాపురంలో జరిగిన ముఖ్యమంత్రి బహిరంగసభ విజయవంతమైందని, వేలాదిమంది ప్రజలు హాజరయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ దగ్గకు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డిని రాకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నారని ఆరోపించడాన్ని ఖండించారు. హెలిప్యాడ్, బహిరంగసభ వేదికవద్దకు ఎవరెవరికి అవకాశం ఇవ్వాలనేది తదితర ప్రోటోకాల్స్‌ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తారని వారు గుర్తు చేశారు. నియోజకవర్గ ఓటరు కూడా కాని మీరు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో పోటీ చేస్తానడం అవివేకమని వారన్నారు. కొండారెడ్డి కుటుంబం గత నాలుగు దశాబ్దాలుగా పశ్చిమ ప్రాంతంలో ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేశారని, అందువల్ల ఆ కుటుంబాన్ని ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తూనే ఉంటారన్నారు.

ఆలయ అభివృద్ధికి మాజీమంత్రి శిద్దా రాఘవరావు విరాళం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం జిల్లా దర్శి పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు రూ.2 లక్షలు విరాళం అందచేశారు. ఈ మేరకు శుక్రవారం ఒంగోలు లోని తన నివాసంలో విరాళం మొత్తాన్ని శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం కమిటీ సభ్యులకు అందచేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ దర్శి పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు రెండు లక్షలు విరాళం అందించిన శిద్దా రాఘవరావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులు శిద్దా రాఘవరావు దంపతులను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు.